నిమజ్జనమ్

ఎక్. భూదేశ్వర రావు

"గోవిందా... గోవింద....
ఏడుకొండల వాడా...
వెంకటరమణా....
గోవిందా.... గోవింద"
భూషయ్య వేంకటేశ్వరుడి పటం ముందు కూర్చుని నెమరేసు కుంటున్నాడు.

నెమరేసుకోటం అంటే లోలోన కాదు. బిగ్గరగా, అదీ చుట్టూరా దడిలా నిలుచున్న ముప్పయ్ మంది జనానికి వినపడేలా. అసలా ముప్పయ్ మందీ ఎందుకక్కడ పోగైందీ, అట్లా భూషయ్య అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా "గోవింద" కొట్టటం గురించీ చెప్పనే లేదు కదూ!

అది భూషయ్య ఇంట్లో వీధి గుమ్మం వైపు గది.

ఆ రోజు విదియ.

క్రొత్త పని ప్రారంభించటానికి బహు భేషైన రోజట. ఆ విషయం సాక్షాత్తూ ఆ పేట శాస్త్రులు గారే సెలవిచ్చారు. భూషయ్యకు మొదట్నుంచీ ఆ శాస్త్రులు గారన్నా, ఆయన మాటన్నా మాంచి గురి. అందుకే శాస్త్రులు గారు పెట్టించిన ముహూర్తానికి

ఆ శుభకార్యం కాస్తా జరిపించేస్తున్నాడు.

శివం పని నేర్చుకోవటం పూర్తయింది. అంటే పనిమంతుడయ్యాడన్న మాట. ఇదేమిటి హనుమంతుడిలా అనుకునేరు. హనుమంతుడు కాకపోతే అతగాడి తమ్ముడనుకోండి. శివం నేర్చుకున్నది ఆపనీ, ఈపనీ అనుకునేరు. అందరూ చేసే అల్లాటప్పా పని కాదది.

రోజులు కవిసొస్తే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సంపాదించలేనంత సంపాదించే బంగారప్పని! ఇది శివం తండ్రి భూషయ్యలో చిరకాలంగా (శివాన్ని ఆ పనిలో పెట్టిందగ్గర్నుంచీ) వేరూనుకొని వున్న ఒకానొక దురభిప్రాయం.

ఆడబిడ్డ ముక్కు పుడక చేసిమ్మంటే అవగింజంత దొబ్బేసే బంగారప్పని!

తాకట్టు గాళ్లనీ, తాగుబోతుల్నీ తన చుట్టూరా త్రిప్పుకునే బంగారప్పని!

బంగారాన్ని రహస్యంగా తరలించేందుకని రకరకాల మూసల్లో పోసే బంగారప్పని!

శివం పని నేర్చుకున్నది ఒన్‌టౌన్‌లో. అదీ "ది గ్రేట్ గోల్డ్‌స్మిత్ ఆఫ్ ఒన్‌టౌన్" పాపారావు దగ్గర. మొత్తం పదేళ్లు పన్నేశాడు. పదేళ్లలోనూ పదీ ఇంటూ పది రకాల ఆభరణాల్ని చెయ్యటంలో గొప్ప నేర్పును సంపాదించాడు.

ఒక సంవత్సరంగా శివం స్వంతంగా కొట్టుపెట్టుకోవాలనుకుంటున్నాడు. కానీ అతని కోరిక ఫలించటం లేదు. దాన్ని అటు పాపారావూ, ఇటు భూషయ్యా కలిసికట్టుగా సమాధి చేస్తూ వస్తున్నారు.

మంచి వర్కరును అప్పుడే వదులుకోటం సుతరామూ ఇష్టంలేదు పాపారావుకు.

కొడుకు చేత స్వంత కొట్టు పెట్టించే ఆర్థిక స్తోమత లేదు భూషయ్యకు.

ఎట్టాగో ఉగ్గబట్టి ఒక్క సంవత్సరం గడిపేశాడు శివం. భోజనానికి రాత్రి వచ్చినప్పుడల్లా తన విషయమై తండ్రితో ప్రస్తావించేవాడు శివం.

"సరే..... చూద్దాం లేరా!" అంటూ ఎప్పటికప్పుడు తప్పించుకునేవాడు భూషయ్య.

చిట్టచివరకు శివమే జయించాడు. దాని ఫలితమే ఈ స్వంత కొట్టు ఆవిర్భావం. దాని తాలూకుదే ఈ తతంగమంతా.

నిజానికి శివం ప్రయోజకుడు కావటం, స్థానిక బ్యాంకు సహాయంతో చిన్నపాటి మిషనరీతో కొట్టు పెట్టుకోటం భూషయ్యకూ, కాంతమ్మకూ నమ్మశక్యం కాకుండా వుంది. ఒకర్నొకరు గిల్లి చూసుకున్నారు కూడా. నిజానికి బ్యాంకు వ్యవహారాలన్నీ పాపారావే దగ్గరుండి స్వయంగా జరిపించాడు.

ఎందుకంటే ఆవూరికి భూషయ్యా, కాంతమ్మలు కట్టుబట్టల్తో వచ్చారు. వచ్చిన అయిదేళ్లకు శివం పుట్టాడు. తర్వాత పదిహేనేళ్లకు చిట్టి పుట్టింది. ఇరవై అయిదేళ్లకు ఎదో తినీతినక ఒక చిన్న ఇంటి [illegible] కొనుక్కున్నాడు భూషయ్య. అదీ శివం చేతికందివచ్చాకనే.

చిట్టికైతే ఈతతంగమంతా మూడు చాక్లెట్లూ, ఆరు ఐస్‌క్రీంల్లా వుంది.

నిజానికి శివం శివంగా వుండేది చాలా అరుదుగానే. శివమెత్తిందా చిందులు త్రొక్కుతాడు. ఆ చిందుల్లో మనక్కనపడేది హనుమంతుడే కానీ పరమ శివుడు కాదు. లేకలేక పుట్టిన వాడు కాబట్టి అల్లారు ముద్దుగా శ్రీరామచంద్రుడిలా పెంచారు. కానీ వాడిలో పెరుగుతున్న కొద్దీ హనుమంతుడి లక్షణాలే అధికం కాసాగాయి. అది టూకీగా శివం మనఃప్రవృత్తి.

ఈ ఒక్క లక్షణం నుంచీ వేరు చేసి చూస్తే శివం మంచివాడే!

చిన్నప్పుడు స్కూలు చదువు చెప్పించే స్తోమతు లేక భూషయ్య శివాన్ని బంగారప్పనిలో పెట్టించాడు. మొదట్లో ఒక సంవత్సరం పని ఎగ్గొట్టి ఎక్కడెక్కడో గోలీకాయలూ, గొడంబిళ్లా ఆడుతూ తిరిగేవాడు. అది రెండో సంవత్సరాని కొచ్చేసరికి సినిమాపిచ్చిగా మారి సంవత్సరం సంవత్సరానికీ షుగర్ వ్యాధిలా శరీరమంతా వ్యాపించిపోయింది. దానికి తోడు ఇటీవల తాజాగా అమ్మాయిల వేటొ కటి! ఇవి భూషయ్యకు పాపారావు అందజేసిన దఫదఫాల శివం ప్రోగ్రెస్ రిపోర్టులు!

"దాన్నేముంది.... వయసు ప్రభావం లెమ్మని" భూషయ్య తనకు తాను సర్ది చెప్పుకున్నాడు. కాంతమ్మ "చిన్నపిల్లాడు లెద్దూ.... పెద్దయితే వాడే తెలుసుకుంటా"డన్నది.

అయితే శివంలో ఒక సుగుణం కూడా వుంది.

అది అతను పేకాటా, త్రాగుడూ జోలికి ఎప్పుడూ పోకపోవటం!

స్వంతంగా కొట్టు పెట్టుకుంటే ఆతర్వాత కొయ్యకు మంచి మంచి పెళ్లి సంబంధాలొస్తాయనీ, దాంతో పాటు కట్నకానుకలు కూడా దండిగా ముడతాయనీ తన్నదాళ్ల ఆలోచన.. తన...

అదిగో అదిప్పుడు సంభవిస్తూవుంది.

శివం ఇంట్లో వున్నప్పుడు మంచం మీదకో, సందు ముందో మాత్రమే ఉండేవాడు. వీధిన పడితే కాలుగాలిన పిల్లే! కానీ పాపారావు దగ్గర కొలువుకు కుదిరిన తర్వాత అది ఈ అయిదేళ్ల దగ్గర్నుంచీ కట్టు కొయ్యక్కట్టేసిన దున్నలా, మెడకు గుదిబండ తగిలించిన మొకిరి కోడెలా ఫీలవుతున్నాడు పూర్ ఫెలో!

శివం స్వంత కొట్టు ప్రారంభోత్సవానికి పాపారావుగారు ప్రత్యేక ఆహ్వానితుడు. పైగా అతని రాకలో ఒక విశేషం కూడా దాగి వుంది. అది శివం కొట్టు ప్రారంభోత్సవం చెయ్యాల్సిన పని. డాక్టర్ కాకపోయినా పాపారావు 'హస్తవాసి' చాలామంచిదని నమ్ముతారు అతని దగ్గర పనిచేసే కుర్రాళ్లంతా. సరిగ్గా ఇట్లాంటి అభిప్రాయమే కొంతమంది కస్టమర్స్‌కూడా ఉంది.

అతని పాపులో తయారైన ఏ వస్తువైనా సరే నాలుగు కాలాలపాటు మన్ని తీరవలసిందే. ఇదిగో ఇది వూడిపోయిందనో, అదిగో అది తెగిపోయిందనో వగైరా రిమార్కులు పాపారావు ముప్పయ్యేళ్ల సర్వీసులో ఎరగడు.

పాపారావు, శివం తల్లిదండ్రులు స్వయంగా వచ్చి తనను ప్రారంభోత్సవం చెయ్యమంటే కాదనలేక పోయాడు. తన చేత్తో తన దగ్గర పన్నేస్తున్న కుర్రాళ్ల కొట్లను ఎన్ని ప్రారంభం చెయ్యలేదు గతంలో. అందులోనూ పాపారావుకు శివం అంటే వల్లమాలిన అభిమానం. ఎట్లా కాదనగలడు మరి!

శివం కాస్త పోకిరీ అయినా పని విషయంలో చాకులాంటి కుర్రాడని పాపారావుకో స్థిర అభిప్రాయం చాన్నాళ్లుగా వుంది.



శివం స్వంతంగా కొట్టు పెట్టుకునే స్థాయికి ఎదిగి, ప్రయోజకుడవుతున్నందుకు భూషయ్యా, కాంతమ్మా ఎంతగానో ఉబ్బి తబ్బిబ్బయ్యారు.

వచ్చిన ఆ వీధి వాళ్ళూ, చుట్టు ప్రక్కల బాగా ఎరిగున్నవాళ్ళూ శివాన్ని నోళ్ళతో మెచ్చుకున్నారు. అక్షింతలతో ఆశీర్వదించారు.

శివం చెల్లెలు చిట్టి పట్టు పరికిణీలో ఎంతో ముద్దొస్తోంది.

ఆ ప్రారంభోత్సవానికే చిట్టి ఒక ప్రత్యేక ఆకర్షణగా అందర్నీ ఆకుట్టుకుంది.

కార్యక్రమం ప్రారంభమైంది.

పాపారావు చిన్న వ్రాత బల్ల ముందు బాసింపట్టు వేసుక్కూర్చున్నాడు. ఆ ప్రక్కనే శివం, భూషయ్యా, కాంతమ్మా కూర్చున్నారు. చిట్టి కాంతమ్మ వళ్ళో ఎంచక్కా కూర్చుంది.

ఆ వ్రాత బల్ల మీద లక్ష్మీదేవి, వేంకటేశ్వరస్వామి విఘ్నేశ్వరుడూ వున్న పటాలు అదే వరుసలో ప్రక్క ప్రక్కనే గోడకు ఆనించి నిలుచోబెట్టి ఉన్నాయ్. ముగ్గురి దేవుళ్ళకూ కుంకుమా, గంధం బొట్టూ, పూలమాలలూ, పటాల మూలలందు గ్రుచ్చిన అగరొత్తులూ సమంగానే ఉన్నాయ్. దేవుళ్ళ ముందర ధూపం, దీపం, నైవేద్యం కొబ్బరికాయలు కూడా సమానంగానే ఉన్నాయ్!

స్తోత్రం మాత్రం శ్రీ వేంకటేశ్వరుడికే ప్రత్యేకం.

అది భూషయ్య భక్తి తత్వం!

అట్లాగని ఆయనకు 'శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం' అంతా కంఠతా వచ్చునుకునేరు. ఒక్క శ్లోకమూ, చివరికి 'కౌసల్యా సుప్రజా రామా' అన్నది కూడా నోటికి రాదు. ఎంతవరకూ మొదట్లో చెప్పానే అదే ఆయన నోటికొచ్చిన స్తోత్ర పాఠం. భూషయ్య చదువు అక్షరాలతోనే కొండెక్కటంతో చదవనూ, రాయనూ కూడా కొడిగట్టిపోయాయి.

అంతెందుకు ఏడు కోట్ల ఆంధ్రులకూ కంఠతా వచ్చిన పదాలు ఏమన్నా ఉన్నాయంటే (నాస్తికులు క్షమించాలి) అవే!

అక్కడే ఉంది శ్రీ వేంకటేశ్వరుడి గొప్పతనమంతా!

పాపారావు లౌక్యం తెలిసినవాడు కాబట్టి మొదట విఘ్నేశ్వరుణ్ణి స్తుతించాడు. ఆ తర్వాత అక్కడ కొలువైయున్న దేవతనీ, దేవుణ్ణీ స్తుతించాడు. ఓ కొబ్బరికాయ అదీ విఘ్నేశ్వరుడి ముందు కొట్టి బంగారప్పనికి శ్రీకారం చుట్టాడు.

పాపారావు వస్తూ వస్తూనే అయిదు తులాల బంగారాన్ని కరిగించి మరీ తెచ్చాడు. ఆ తెచ్చిన బంగారం ముద్ద నెత్తిన నాలుగు సుత్తి దెబ్బలు వేసి, మచ్చు చూసి, దాన్ని శివానికి చూపించి ప్రారంభోత్సవం కాస్తా అయిందనిపించాడు.

ఆశీర్వచనాలు పలికిం తర్వాత సదరు బంగారాన్ని శివం చేతుల్లో పెట్టి "శివం! దీన్తో రెండు పేటల నాంతాడు చెయ్యాలి. క్రొత్తగా ప్రారంభించావు కాబట్టి కొంచెం ఆలస్యమైనా ఫరవాలేదు. మొదటిసారి కాబట్టి నీకు పని నేనే యిస్తున్నా!" అన్నాడు పాపారావు తన వంతు సంతోషాన్ని

నిమజ్జనమ్

వ్యక్తపరుస్తూ.

రెండు పేటల్లో నాంతాడు ఎట్లా చెయ్యాలో, కొలతలూ, నికర తూకం చెప్పి అందరి వద్దా సెలవ్ తీసుకొని పాపారావు వెళ్ళిపోయాడు.

ప్రారంభోత్సవానికి వచ్చిన వాళ్ళంతా దాదాపుగా తలొక వస్తువూ ఇస్తామని వాగ్దానం చేశారు శివానికి.

ఎవరో ఒకావిడ పట్టీలు చేసి పెట్టమని అప్పుడే నాలుగొందలు బయానాగా శివం చేతిలో పెట్టింది. అంతే! ఆ వెంట వెంటనే నాలుగైదు వెండి ఆర్డర్లూ వాటి వెంట కొంత సొమ్మూ శివం చేతిలో వచ్చి పడ్డాయి.

శివం చేతిలో వున్న డబ్బు తీసుకుని దేవుళ్ళ ముందర బల్ల మీదుంచింది కాంతమ్మ.

"దేవుడా! ఇట్లాగే నా కొడుక్కి రోజుకి నూరు నాంతాళ్ళూ, ఆరు నల్లపూసల గొలుసుల పని ఇప్పించు సామీ! దేవుడా....!" అంటూ మనసులోనే మొక్కుకుంది. కాంతమ్మ 'దేవుడా!' అని అన్నదే కానీ నిజానికామె మొక్కుకుంది ముక్కోటి దేవతలకూ.

భూషయ్య మళ్ళీ బిగ్గరగా "గోవిందా.... గోవింద.... ఏడకొండలవాడా.... వెంకటరమణా.... గోవిందా.... గోవింద...." అంటూ ఓ కొబ్బరికాయని దెబ్బకు సగానికి పగలేశాడు. ఆ తర్వాత కాంతమ్మా, తర్వాత శివం చెరో కొబ్బరికాయా కొట్టారు. కానీ అవి సమంగా పగల్లేదు. ముగ్గురూ ముగ్గురి దేవుళ్ళకూ 'మార్చింగ్'లా ఒకేసారి నమస్కరించారు.

వాళ్ళను చూసిన చిట్టి, చిట్టి చేతులతో తనూ ఓ నమస్కారం పెత్తింది.

భూషయ్య వచ్చిన వాళ్ళందరికీ తాంబూలం, పంచదార కలిపిన కొబ్బరి ముక్కలూ పంచాడు. వాళ్ళంతా శివానికి 'శుభం' పలికి వచ్చిందారి పట్టారు.

భూషయ్యకు బాగా తెలిసిన ముగ్గురు మాత్రం చెరో అయిదూ, ఒకరు పదీ నోట్లను శివాన్ని ఆశీర్వదిస్తూ అతని చేతిలో పెట్టారు.

పనేమీ మొదలు పెట్టకుండానే పదిహేనూపాయలు అదీ కొట్టు ప్రారంభంనాడే కొడుకు కళ్ళ జూట్టం శుభంగానే అన్పించింది కాంతమ్మకు. ఆ ఆనందంలో కాంతమ్మ కాసేపు గాల్లో తిరిగొచ్చింది. భూషయ్య కూడా కాసేపు గాల్లో తేలిపోయాడు కానీ ఎక్కడ పడిపోతానో అని చెప్పేసి చప్పున భూమ్మీద కొచ్చేశాడు.

కాంతమ్మ మాత్రం అవకాశం వచ్చిందే చాలని చాలాసేపు గాల్లోనే విహరించింది.

అయిదేళ్ళ చిట్టి కూడా నాలుగు అక్షింతలు పడ్డంతో అదో పెళ్ళి తంతులా అన్పించింది చిట్టికి.

నిజానికి ఇంటిల్లిపాదీ పెళ్ళి భోజనాలే చేశారా పూట!

సాయంత్రం శివం అట్లా బయటికెళ్ళి స్నేహితులతో చక్కర్లు కొట్టి కాస్త పొద్దు పోయాక గానీ ఇంటికి రాలా. గతంలో అయితే భూషయ్యా కాంతమ్మలు కేకలేసేవారు. కానీ ఇప్పుడు కొడుకు సంపాదనాపరుడు. అందుకే కిక్కురు మన్లేదు.

సహజంగా మధ్యతరగతి కుటుంబాల్లో సంపాదనాపరుడైన కొడుకు ఎంత తప్పు చేసినా తల్లిదండ్రులు గట్టిగా మందలించలేరు. గట్టిగా మందలించటం మాట అటుంచి పన్నెత్తి మాట కూడా అనరు.

ఆ సంపాదన అంత గొప్పది. కొడుక్కీ, తండ్రికీ మధ్య అది సరిహద్దుల్ని నిర్ణయిస్తుంది. ముఖ్యంగా ఈ దేశంలో అయితే ఇది మరీను. అట్లా మందలించటం జరిగిన ఏ వృద్ధ తల్లికీ, తండ్రికీ సహజమైన చావు రాదు.

వస్తే గిస్తే అకలిచావో...? బలవంతపు చావో...? అంతే...!

భూషయ్య, కాంతమ్మలు కలలుగన్న రాత్రి వాళ్ళ జీవితంలో ఏదన్నాపుంటే అది ఆ రాత్రే. శివం మాత్రం ఎప్పట్లా గుర్రుపెట్టి మొద్దు నిద్రే పోయాడు.

తెల్లవారింది.

[illegible] శివం [illegible]

భూషయ్య [illegible] తనదైనంది [illegible] నిదుగ్గుపై బయటికి పోయాడు.

శివం [illegible]

అపరాజితకు మళ్ళీ అవకాశం

'రామాయణం'లో మండోదరి పాత్రను ఒక సవాల్‌గా తీసుకొని ఆ పాత్రకు న్యాయం చేకూర్చిన 36 సంవత్సరాల అపరాజితకు మళ్ళీ మరో అవకాశం వచ్చింది. నటీనటులు భరత్‌భూషణ్-రేత్నాభూషణ్‌ల కుమార్తె అయిన అపరాజితకు అనుకోకుండా టి. వి. పరిశ్రమలో అవకాశం వచ్చింది. కళాకారుల యింట పుట్టినా ఆమె నటనకు దూరంగా వుండాలనుకుంది కాని 'రామాయణ్'లో రామానంద్‌సాగర్ అవకాశం కల్పించాడు. డబ్బింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్ చిత్రాల్లో కూడా అపరాజిత నటిస్తోందట. ఆమె భవిష్యత్తు ఆశాజనకమే నను కుంటున్నారు తల్లిదండ్రులు. అనుకోరా మరి!

కూర్చున్నాడు. అగరొత్తి ఒకటి వెలిగించి ఎదురుగా గోడకు వ్రేలాడుతోన్న శ్రీ వేంకటేశ్వరుడికి ఒక దణ్ణం పెట్టి పని ప్రారంభించబోయాడు.

నిన్న తల్లి తనకు చెప్పిన విషయం గుర్తుకు రావటంతో బంగారప్పనికి ఆ రోజుకు వాయిదా వేసుకున్నాడు.

పట్టీలు చేసేందుకని మిషనుమీద తీగలాగే కార్యక్రమం చేపట్టాడు. మధ్యాహ్నానికల్లా చక్కగా, నాజూగ్గా తీగలాగటం పూర్తయింది. లాగిన తీగను ఒకటికి రెండు సార్లు చూసుకుని శివం తెగ మురిసిపోయాడు. ఆ మురిపాలలో చెప్పాడ్డూ! కాంతమ్మ కూడా పాలు పంచుకుంది.

శివం భోంచేసిన వెంటనే మళ్లీ పనిలో నిమగ్నమైపోయాడు. అట్లా సాయంత్రానికల్లా జత పట్టీల్ని సునాయాసంగా తయారు చేశాడు శివం. షాపులో పని చేసేటప్పుడైతే రెండు జతల పట్టీల్ని సాయంత్రానికల్లా యజమాని కిచ్చేసేవాడు. తొలి రోజు కావటంవల్లా, ఎవరి సాయమూ లేనందువల్లా కాస్త టైమ్ తీసుకుంది శివానికి.

తెల్లవారితే వినాయకచవితి.

దగ్గర్లోవున్న థియేటరులో రేపు రద్దీగా వుంటుందేమోనని సాయంత్రమే శివం ఫస్ట్‌షో 'పాతాళభైరవి' సినిమాకి చెక్కేశాడు. తీరా చిత్రం చూశాక పాతాళభైరవి బొమ్మ తనకే లభ్యమైనట్టు ఫీలయ్యాడు శివం.

వేకువకు ముందే వినాయకచవితి వచ్చేసింది.

ఎన్నిమిదో ప్రపంచ వింతలా శివం తెల్లవారుజామునే లేచాడు.

ఇరుగు పొరుగు స్నేహితులతో కలిసి సైకిలుమీద ఊరు బైటికెళ్లాడు. తోరణాలకు మామిడాకులూ, విఘ్నేశ్వరుడి పూజకు పత్రిగడ్డా పట్టుకొచ్చాడు.

కాంతమ్మ ముందు శివానికీ, తర్వాత చిట్టికీ తలంటిపోసింది. క్రొత్త బట్టల్ని తీసి ఇచ్చింది శివానికీ, చిట్టికి. తనే తొడిగి ముస్తాబు చేసింది. దిష్టి తగులుతుందేమోనని బుగ్గకు చుక్క కూడా పెట్టింది. చెప్పాడ్డూ! చిట్టి చూట్టానికి తోడిపెళ్లికూతుర్లా చూడ ముచ్చటగా ఉంది.

తర్వాత భూషయ్యా, కాంతమ్మా ఇద్దరూ తలారా స్నానం చేసి దాపుడు బట్టలు కట్టుకున్నాడు.

గతంలో వినాయక చవుతుల్ని చాలానే చూశారు వాళ్లు. ఈ వినాయకచవితి మాత్రం ఆ ఇంటికి వస్తూనే ఎంతో ఆనందాన్ని మూటకట్టి తెచ్చింది. ఈ పండక్కి శివం చాలా ఎత్తుకు ఎదిగి పోయాడని మురిసిపోయారా తల్లీ తండ్రీ.

చిట్టికయితే ఎంతో ఆనందంగా వుంది. ముందు ముందు అన్నయ్య తనకెన్ని నగలు చేసిస్తాడో అని తల్లంటే ఎంతో సంబరపడిపోయింది. ఆ మాటే తన జట్టీలోని నేస్తాలతో అంది కూడా. వాళ్లలో కొంతమంది సంతోషిస్తే మరికొంతమంది ఉడుక్కున్నారు.

విఘ్నేశ్వరుడి ముందు చిట్టి పలకా, బలపం శివం తాలూకు సుత్తి శానం వగైరాలూ, తండ్రి

జితేంద్ర ఇక్కట్లు

ఒకప్పుడు దక్షిణాది నిర్మాతల చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చిన జితేంద్రకు యిప్పుడు ఆ అవకాశాలు సన్నగిల్లాయట. దేవానంద్‌లా ఎవర్‌గ్రీన్ హీరోలా వుందామనుకున్నాడు గాని వీలు కాలేదు. తన వయసులోనే వున్న హీరోయిన్లతో నటించమని ఆఫర్లు వస్తున్నాయట కాని, మనస్కరించటం లేదట. కారణం ధర్మేంద్ర కుర్ర హీరోయిన్లతో నటించటమే. ఈ విషయాలు స్నేహితులకు చెప్పుకొని కన్నీరు మున్నీరవుతున్నాడు జితేంద్ర. పూర్ ఫెలో!

బట్టలమూట తాలూకు మిటరుబద్దా, చిట్టా పుస్తకం, కాంతమ్మ కొత్తగా పేనుకున్న పుస్తెల తాడు, నల్లపూసలూ ఇంకా చాలానే చోటు చేసుకున్నయ్! వాటన్నింటికీ పేరు పేరునా పసుపు, కుంకుమా, గంధంబొట్లూ పెట్టింది కాంతమ్మ.

పూజ ముందు కూర్చున్న కాంతమ్మ ఏదో గుర్తు వచ్చినదాన్లా "ఒరే! శివం...!" అంటూ కేకేసింది.

"ఏమిటమ్మా! ఏలిచావ్...?" అంటూ వచ్చాడు శివం.

"దేవుడి దగ్గర పెడదాం గానీ... మొన్న పాపారావుగా రిచ్చిన బంగారం పట్రా... కావిడిపెట్టె సొరుగులో పెట్టా... పట్రారా...?" అంటూ శివానికి పని పురమాయించింది.

"అట్లాగే" అంటూ శివం లోపలికెళ్ళి బంగారంతో సహా తిరిగొచ్చాడు.

కాంతమ్మ దాన్నందుకుని విఘ్నేశ్వరుడి ముందున్న పత్రిలో ఒక వెడల్పాటి మామిడాకు మీదుంచింది.

పసుపు రంగుతో మెరిసిపోతున్న దానికింత పసుపు రాసి కుంకుమ గంధం కలిపి బొట్టు పెట్టింది అది చాలదన్నట్లు తర్వాత దానిమీద నాలుగు అక్షింతలు కూడా వేసింది. దాంతో బంగారం ముద్ద తన పూర్వపు నిగనిగల్ని కోల్పోయింది.

"స్వామీ! సంవత్సరం తిరిగొచ్చేకల్లా నా కొడుకు ఇంతకు రెండింతలు బంగారం సంపాదించాలి స్వామీ! నా కొడుకు... తప్పకుండా సంపాదించాలి స్వామీ! మళ్ళీ చవితినాటికి నీకు ఉండ్రాళ్ళు రెండింతలు పెడతా స్వామీ!" మనసులోనే మొక్కుకుంది కాంతమ్మ అమ్మ మనసు.

భూషయ్య "గోవిందా..." అని నాలిక్కరుచుకుని అక్కడే ఆగిపోయాడు.

ముగ్గురూ మూడు కొబ్బరికాయలు కొట్టి దణ్ణాలు పెట్టుకున్నారు. చిట్టి కూడా తన వంతుగా చిట్టి చేతుల్ని జోడించి దణ్ణం పెట్టుకుంది.

'అయితే ఆ ఇంట్లో నాలుగింట మూడొంతుల మంది మాత్రమే దేవుణ్ణి అది కావాలి, ఇది కావాలి అని అడగటం జరిగింది.

ఉండ్రాళ్ళతో పాటు కాంతమ్మ ఆరోజు స్పెషల్‌గా గారెలూ, పాయసం చేసింది. చిట్టి పాయసం ఎప్పుడు తిందామా అని పొద్దుట్నుంచీ అనుకుంటుందేమో వినాయకుడు చప్పునే అనుగ్రహించాడు.

కాంతమ్మ పూజ కాగానే అందరికీ గారెలూ, పాయసం వడ్డించింది. అందరూ ముందు గారెలు తింటుంటే చిట్టి పాయసం లాగించేసింది. ఆ హుషారులో గారెల్ని మరిచిపోయి తన నేస్తాన్ని కలిసేందుకని మూతి కూడా తుడుచుకోకుండా వీధిలోకి దౌడు తీసింది.

ఆ రోజుకు శివం పంచె తొడుక్కున్నాడు.

భూషయ్య చాలా సంవత్సరాల తర్వాత పగటిపూట ఓ కునుకు తీశాడు.

మర్నాడు-

లేస్తూనే వినాయకుడి దగ్గరుంచిన వస్తువుల్ని తీసి ఎక్కడి వక్కడ పెట్టాడు శివం. సర్దటంలో చిట్టి కూడా శివానికి సహకరించింది. వినాయకుణ్ణీ, పత్రినీ వేరుకాకుండా జాగ్రత్తగా ప్లాస్టిక్ వైరు బుట్టలో పెట్టింది కాంతమ్మ. అట్లా వేరుచేస్తే పాపం చుట్టుకుంటుందని కాంతమ్మకు ఎప్పట్నుంచో ఉన్న ఒకానొక గుడ్డి నమ్మకం.

సర్దటంలో సహకరించినందుకూ, నిమజ్జనం చేసేటందుకు తోడుగా వచ్చేందుకూ అని చిట్టి చేతిలో 'వరహా' పెట్టాడు శివం. నాలుగు రూపాయి బిళ్లలూ మొదటిసారిగా తన చేతిలో పడటంతో చిట్టి ఆనందంతో గెంతింది. గంతులు పెడితే రూపాయి బిళ్లలు పడిపోతాయని" తల్లి కేక వేయటంతో ఎక్కడ నిజంగా పడిపోతాయోనని చెప్పి చిట్టి వాటిని పిడికిట్లో గట్టిగా పట్టుకుని గెంతడం మానేసి పొందిగ్గానిల్చుంది.

నిమజ్జనమ్

అన్నీ సర్దటంతో అక్కడి ప్రదేశమంతా ఏదో వెలితిగా ఉన్నట్లు అన్పించింది చిట్టికి. కాసేపు ఏదో అమూల్య వస్తువును పొగొట్టుకున్నట్లు ఫీల యింది చిట్టి చిన్నారి మనసు.

బుట్ట పట్టుకుని శివం ముందు నడుస్తుంటే చిట్టి వెనకాల చేతులూపుకుంటూ నడిచింది కాలువ వైపు. పత్రితో బుట్ట నిండిపోయి ఉంది. రూపాయి బిళ్లలు ఇంట దగ్గర బయల్దేరేటప్పుడే తల్లి తీసేసుకోవటంతో అవి పోతాయన్న బెంగ ఎప్పుడో పోయింది చిట్టికి.

శివం, చిట్టి కాలువగట్టును సమీపించారు.

కాలువలో నీరు పల్చగా ప్రవహిస్తోంది.

రేవులో జనం లోపలికి దిగేందుకని అక్కడ నాలుగు చెక్కుడు రాళ్ల మెట్లున్నయ్. అందరూ వినాయకుణ్ణి నిమజ్జనం చేసే చోటు అదే కాబట్టి రద్దీగానే ఉంది రేవు. పిల్లలతో, తల్లులతో పరికిణీలూ, వోణీలూ వేసుకున్న అందమైన అమ్మాయిలతో ఆ ప్రదేశమంతా తిరనాళ్లలా ఉంది. అక్కడక్కడా పాతిక ముప్పయి మంది కుర్రాళ్లు రోమియోల్లా నిలుచుని ఉన్నారు. వాళ్ల పని వాళ్లు చేసుకు పోతున్నారు.

శివం మెట్లు దిగుతూ ఒక చేత్తో చిట్టి చేతిని పట్టుకుని జాగ్రత్తగా క్రిందికి నడిపించాడు. ఇద్దరూ చివరిమెట్టు మీద నిల్చున్నారు. రేవులోని నీళ్ళు కాళ్లకు తగుల్తున్నాయి. చిట్టి కాళ్లకు చల్లటి నీళ్లు తగలటంతో అరికాళ్లలో ఎవరో కితకితలు పెట్టినట్టు కలకిలా నవ్వింది.

ఉన్నట్టుండి శివం కోప్పట్టంతో చిట్టి మూతి ముడుచుకుంది.

శివం బుట్టలో ఉన్న మట్టి వినాయకుణ్ణి, ప్రతినీ కలిపి చిట్టి దోసిట్లో పెట్టి "ఇప్పుడు విడువ్... నీళ్లల్లో..." అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్టుగా.

ముద్దొస్తున్న మట్టి వినాయకుణ్ణి నీళ్లపాలు చెయ్యాల్సి వచ్చిందేమా? అని విచారంగానే దోసిలిని నీళ్లలో వదిలేసింది చిట్టి. నీళ్లలో వదిలాక అవి నీళ్ల మీద తేలుతూ కొట్టుకు పోతుంటే ఎంతో ఆనందం వేసింది చిట్టికి. ఆ దృశ్యాన్ని చూస్తూ తన్మయత్వంలో కాసేపు అట్లాగే నిలుచుండి పోయింది చిట్టి.

"చూసింది చాల్లే! ఇంక రా...." అని శివం విసుక్కోవటంతో చిట్టి చడటానికి పుల్‌స్టాప్ పెట్టి అన్నతో పాటు గట్టు మీది కొచ్చింది. గట్టు మీద నిల్చుని చూస్తే కాలువలోని నీళ్లన్నీ ఆకూ అలంతో నిండిపోయి ఆ ప్రదేశమంతా పచ్చగా కన్పించింది. అక్కణ్ణుంచి కొంత పత్రిమాత్రం దిగువకు కొట్టుకు పోతూ కన్పించింది.

ఎవరో పత్రితో పాటు పొరపాటున బుట్ట కూడా నీళ్ళల్లో వదిలేయటంతో అది కాసేపు పడవలా సాగి, తర్వాత బోల్తా కొట్టింది. బుట్ట పారేసుకున్న వాళ్ల తెలివి తక్కువకు శివం కాస్త పగలబడి నవ్వు కున్నాడు. కొట్టుకు పోతోన్న బుట్టను చూసిన చిట్టికేమో "పాపం!" అని జాలేసింది.

అన్నా చెల్లెళ్లిద్దరూ ఆ దృశ్యాన్ని పావుగంట తిలకించి ఆ తర్వాత తీరిగ్గా ఇంట దారి పట్టారు.

వినాయక నిమజ్జనం కాస్తా జరిగి పోవటంతో శివం తన పనిముట్లన్నీ ఎక్కడ వక్కడ సర్దుకున్నాడు.

పాపారావు గారి పని చేసేందుకు బల్లముందు కూర్చున్నాడు.

అగరొత్తి ఒకటి వెలిగించి ఎదురుగా ఉన్న దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు. ముందున్న బల్ల సొరుగు లాగి ఒకసారి చూశాడు. చిన్న చిన్న పనిముట్లు తప్పితే 'అసలు పదార్థం" అందులో లేదు.

గబగబా లేచి వెళ్లి ప్రక్క గదిలో వున్న కావిడిపెట్టి తెరిచాడు. వేయి కళ్లతో సొరుగంతా గాలించాడు. అందులోనూ లేదు.

శివం మనసు ఏదో కీడును శంకించింది.

వేసే వేసే సుత్తి దెబ్బ ఒక్కసారి ఆగిపోయినట్టు శివం గుండె క్షణకాలం ఆగిపోయింది. అట్లా ఆగిపోయినా బాగుండేది. లేదే? మళ్లీ కొట్టుకోటం మొదలైంది. అయితే మునుపట్లా మాత్రం కాదు? మరింత వేగంగా....! శర వేగంగా....!!

అప్పటికే శివం ఒళ్లంతా చెమట్లు పట్టాయ్.

భయం, ఆందోళన, కంగారు ముప్పురికొనగా "అమ్మా...." అని అరిచాడు శివం.

వంట గదిలో మండని కట్టెలతో సతమతమౌతున్న తల్లి పాలిట ఆ కేక పెడుగుపాటే అయ్యింది.

"ఏమిట్రా శివం....? అట్లా అరిచావ్....? ఏమైందిరా...?" అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తూ వచ్చిందామె వంటింట్లోంచి చేతనున్న గిన్నెతో సహా. ఆమె ప్రశ్నల్లో వరసగా ఆందోళన, భయం, కంగారు చోటు చేసుకున్నాయి.

"బంగారం.... కన్పించటం లేదే.... అదే... పాపారావు గారిచ్చింది...." "నువ్వు తీసి.... దాయలేదూ...?" శివం గొంతు పెగిలిరాక ఎట్లాగో ఒక్కోమాటా అనగలిగాడు. అదీ ఒంట్లోని సత్తువనంతా కూడదీసుకుని మరీ.

"బంగారమా...? నాకేం తెల్సురా...? నిన్న నువ్వేగా... పెట్లో నుంచి తీసింది...? మళ్లీ పెట్టలేదా దాన్లో...? ఒక్కో మాటనూ ఉచ్చరిస్తూ ఏడుపు లంఘించుకుంది కాంతమ్మ.

అప్పటికే విషయం పూర్తిగా అర్థం కావటంతో కాంతమ్మ ముఖమంతా పాలిపోయింది.

కాస్త తెలివి తెచ్చుకుని... "ప్రొద్దున సర్దేటప్పుడు చిట్టగానీ తీసిందేమో... అడిగావా...?" అన్నది కాంతమ్మ.

చిట్టి ప్రస్తావన రావటంతో శివం వీధిలోకి చూసుకు వెళ్లి అంతే వేగంగా చిట్టి రెక్క పుచ్చుకుని మరీ వచ్చాడు.

"చిట్టీ! నువ్ బంగారం తీశావా? అదే దేవుని దగ్గర పెట్టింది..." ఇద్దరూ ఆత్రంగా కోరస్‌లాఅడిగారు చిట్టిని.

"లేదమ్మా! నేనసలు చూలందే?" అంటూ తాపీగా ఎదురు ప్రశ్నించింది చిట్టి.

ఆ మాట వింటూనే శివం కుప్పలా కూలిపోయాడు.

కాంతమ్మ నోట మాటరాక పిచ్చి చూపులు చూస్తూ నిలుచుండి పోయింది.

వీధిలోని తన జట్టంతా ఎక్కడ చెల్లా చెదరవుతుందోనని చిట్టి బయటికి పరుగు తీసింది.

పోనీ భూషయ్యగాని తీసి దాచాడను కుందామా అంటే అతగాడు తెల్లారకట్టే బట్టల మూట నెత్తిన పెట్టుకుని కేగర్లో అంటూ పోయాడాయె!

ఆ ఇంట్లో ఆ పూట హాయిగా ఉన్న వాళ్లెవరన్నా ఉంటే అది పొరుగూరెళ్ళిన భూషయ్య, అన్నెం పున్నెం ఎరుగని చిట్టీనూ.

భూషయ్య బాగా ప్రొద్దుపోయిం తర్వాత వచ్చాడా రోజు.

భూషయ్యను చూస్తూనే కాంతమ్మ గుండె చెరువయ్యేలా విలపించింది. శివం పూర్తిగా ముఖం చాటేశాడు. ఎట్లాగో కాంతమ్మ గుండె దిటవు చేసుకుని ఆ దుర్వార్త కాస్తా భర్త చెవినేసింది.

తన రెండు కాళ్ల నెవరో ఒక్కసారిగా తెగేసినట్టు కుప్పలా కూలిపోయాడు భూషయ్య.

ఆ రాత్రి శివరాత్రి అయితే జాగరణ ఫలితం తాలూకు పుణ్యం ఆ ఇంట్లో ముగ్గురికి దక్కేది. గుర్రుపెట్టి నిద్రపోయిన పాపానికి చిట్టి పాపాన్నే మూటకట్టుకునేది.

తెల్లారకట్టే –

అది కాలువ గట్టు.

తండ్రి కొడుకు లిద్దరూ రేవు మెట్ల మీద కూర్చున్నారు.

ఇద్దరు గంతగాళ్లు రేవు రేవంతా గాలిస్తున్నారు. నీళ్లకేసే చూస్తున్నాయి మెట్లు ఆశగా. చుట్టూరా ఉన్న ప్రేక్షక జనాన్ని లెక్కిస్తే దాదాపు నూరుకు పైగానే ఉంటారు. కానీ లెక్కపెట్టే పరిస్థితుల్లోనే ఆ తండ్రీ లేడు... కొడుకూ లేడు...!

గజీతగాళ్ల ఒంట్లోని శక్తంతా ఏట్లో పిసికిన చింతపండు బాపతైంది. పోయిన బంగారం పోతూ పోతూ ఈతగాళ్ల కూలి రూపంలో రెండు పార్లమెంటు భవనాల్ని పెకలించుకు పోయింది.

భూషయ్య ఆ రాళ్లలో తనూ ఒక రాయయ్యాడు.

శివం ముఖం రేవులోని బురద నీరులా నల్లగా వుంది.

కాంతమ్మ పాకుడు బండమీద జారిపడిందాన్లా వెర్రిగా చూస్తూ వీధి గుమ్మం దగ్గిర కూలపడింది.

షరా మామూలే? ఇరుగు పొరుగు ఓదార్పులూ, పుల్ల విరుపు మాటలూన్నూ!

విఘ్నేశ్వరుడు వాళ్లకీఏడు రెట్టింపు బంగారం ప్రసాదిస్తాడో లేదో తెలియదు గానీ, పోయిన పసిడి మాత్రం ఆ ముగ్గురికీ ఆ రోజు రెండు పూటలా 'పస్తు'నే ప్రసాదించింది!

o